19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 18 నవంబరు 2025 | పేజీలు 8

# అద్దంకి అభివృద్ధికి సహకారం అందిస్తా



- మంత్రులు రవికుమార్, నారాయణ సుడిగాలి పర్యటన
- రూ.7.25 కోట్లతో రోడ్లు, కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.25 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాలు ప్రారంభం
- 60 మంది నిరుపేదలకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ
- 230 సైకిళ్లు విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌లు సోమవారం ప్రారంభించారు. మంత్రులు పలు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. అద్దంకి పట్టణంలో రూ. 7.25 కోట్లతో సిసి రహదారులు, సైడు కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి పసుమర్తిపాలెంలో రూ. 15 లక్షల నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని, శ్రీ ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రూ. 25 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాలును ప్రారంభించారు. అసిస్ట్, ఎన్‌ఆర్‌ఈ డిసిఏపి సంస్థల సహకారంతో 230 సైకిళ్లను విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం 60 మంది నిరుపేదలకు ఇంటి నివాస స్థలాల పట్టాలను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌పిసెల్ కింద రూ. 50 లక్షల నిధులను డ్వాక్రా సంఘాలకు మంత్రులు పంపిణీ చేశారు.

కూటమి ప్రభుత్వ పాలనలో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని మంత్రి రవికుమార్ చెప్పారు. అద్దంకి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల కాలనీలలో రహదారులు, కాల్వల నిర్మాణానికి రూ. 3.5 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్య లేకుండా నూతన బైపాస్ ఏర్పాటుకు రూ. 18 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. అలాగే చెరువు కట్ట అభివృద్ధికి నిధులు కేటాయించాలని పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిని కోరారు. చెరువు కట్టపై నివాసం ఉంటున్న వారందరికీ ఇంటి నివాస స్థలాలు పంపిణీ చేస్తున్నామని, వారి ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల నిధులు ఇస్తామన్నారు. వారికి ఇచ్చిన కేటాయించిన ప్రాంతంలో నివాసయోగ్యంగా

మిగతా 8లో



# కూటమి పాలనలో జిల్లాకు మహర్దశ

**విశాఖ సిఐఐ సదస్సుతో జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు**

**5 వేల మందికిపైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: విశాఖ సీఐఐ సదస్సుతో ప్రకాశం జిల్లాకు రూ. 3,704 కోట్ల పెట్టుబడులు, 5 వేలకుపైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి సోమవారం మీడియా తో మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగిన సిఐఐ సదస్సు ద్వారా 614 ఎంవోయూలతో రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు,16 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయి. అందులో ప్రకాశం జిల్లాకు రూ. 3,704 కోట్ల పెట్టుబడులతో 5 వేలకుపైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌కి కృతజ్ఞతలు. చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి. ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. ఎన్నికల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం, కానీ 20 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు

మిగతా 8లో

# మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు

**యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు పోరాటం**

**రాష్ట్ర ఆర్థిక జీవనాడిగా మారబోతున్న విశాఖ**

**పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మళ్లీ రుజువు**

**అయిదేళ్లలో పైసా తీసుకురాలేని వైకాపావి పనికిరాని విమర్శలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి, మేజర్‌న్యూస్: విశాఖ సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మరోసారి రుజువైందని, అయిదేళ్లలో పైసా తీసుకునిరాని వైకాపా వాళ్లు దానిపై చేసే పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదని దర్శి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి బలమైన బ్లూప్రింట్ ఇచ్చిన ఇలాంటి కార్యక్రమంపైనా బ్లూ మీడియా విషం కక్కడం విషాదకరమని మండిపడ్డారు. 12 ప్రధాన రంగాల్లో 13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఒప్పందాలు కుదరడం రాష్ట్ర చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డు అని, అందుకు సంతోషించాలి.. సంబరాలు చేయాల్సిందిపోయి చౌకబారు విమర్శలు దివాళాకోరు, దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కూటమి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలకు మించిన ఫలితాలు వచ్చేలా జరుగుతున్న కృషిని ఓర్వలేని ఏడుపులని దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు అనే అయస్కాంతం ప్రపంచ వ్యాప్త పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నంత వరకు ఇకపై ఏపి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు.







కేరళలోని కొచ్చిలో హోటల్ తాజ్ కొచ్చిన్ ఇంటర్నేషనల్‌లో కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం, కొచ్చిన్ స్మార్ట్ మిషన్ లిమిటెడ్, గ్రేటర్ కొచ్చిన్ డెవలప్మెంట్ అథారిటీ, కొచ్చి మునిసిపల్ కార్పొరేషన్, కొచ్చి మెట్రో రైల్ లిమిటెడ్, పలు బ్యాంకు ప్రతినిధులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

# కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు

**విశాఖ సిఐఐ సమ్మిట్‌తో రాష్ట్రంలో పెట్టుబడుల రంగంలో కొత్త అధ్యాయం**

**టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏపి టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖలో జరిగిన సిఐఐ గ్లోబల్ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశను పూర్తిగా మార్చే చారిత్రాత్మక వేదికగా నిలిచిందని, రాష్ట్రంలో పెట్టుబడుల పునర్నిర్మాణ యుగానికి ఇది నాంది అయిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఒంగోలులోని టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ మళ్లీ టాప్ డెస్టినేషన్‌గా నిలిచింది. చంద్రబాబు పథకాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెట్టుబడుల ప్రపంచాన్ని ఆకట్టుకున్నాయి'అని అన్నారు. 613 ఒప్పందాల ద్వారా 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం చిన్న విషయం కాదని, ఈ సంఖ్యలు ఏ రాష్ట్రానికీ దక్కని చరిత్రాత్మక విజయం అని పేర్కొన్నారు. జగన్ రెడ్డి విధ్వంసకర పాలనలో భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిన రిన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబిసి వంటి ప్రధాన కంపెనీలు ఇప్పుడు తిరిగి ఏపికు వస్తున్నాయి. ఇదే టిడిపి పాలనపై ఉన్న విశ్వాసం అన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన సదస్సు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రము భట్టిప్రోలు గ్రామంలో వరి పంట కొనుగోలు అవగాహన కార్యక్రమం మండల రెవెన్యూ అధికారి మరియు మండల వ్యవసాయ అధికారుల సమిష్టి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తహశీల్దారు ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజనుకు గానూ చేపట్టు వరి పంట కొనుగోళ్ల గురించి దిశా నిర్దేశం చేశారు. మండలంలో వరి పంట కోతకు వస్తున్నందున సంబంధిత అధికారులందరూ సన్నద్ధంగా ఉండి, రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా, గిట్టుబాటు ధరకు వారి వద్ద నుంచి కొనుగోలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, పంట కోతకు వచ్చిన రైతులు వారి ధాన్యాన్ని బాగా ఎండ పెట్టుకోవటం ద్వారా, ధాన్యంలో తేమశాతం నిర్దిష్ట స్థాయికి తీసుకురావచ్చన్నారు. అప్పుడే పంట కొనుగోలు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తవని వివరించారు. ప్రతీ రైతు కూడా నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందిగా కోరారు. ఇందులో భాగంగా ఆయన గ్రామ వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు చేశారు. మండలంలో మొత్తం 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని, ఆయా గ్రామాల్లో ఉన్న క్లస్టరు గ్రామాలన్ని ప్రధాన కేంద్రంలో ధాన్యం అమ్ముకోవచ్చని తెలియ చేశారు. ఇందులో భాగంగానే ఆయన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్ప ర్లతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని విఏఏలకు విఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు శాంతలక్ష్మి, వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్నిస్‌లో హైవెండ్ విద్యార్థికి బంగారు పతకం




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్ 10 వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభకనబరచి బంగారు పతకం సాదించాడని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు తెలిపారు. శ్రీకాకుళం లోని పాతపట్నంలోని మహేంద్ర జూనియర్ కాలేజ్ లో ఈ నెల 11, 12,13 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పఠాన్ హసన్ ఖాన్ పాల్గొని అండర్- 19 విభాగంలో బంగారు పతకం సాధిం చాడన్నారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందు చేతుల మీదగా బంగారు పతకం, ప్రశంసా పత్రం అందజేశారని సాయి మహేంద్రబాబు వివరించారు. బంగారు పతకం సాధించిన హసన్ ఖాన్ ను, పిఈటీ బత్తుల వీరశేఖర్ ను హైవెండ్ హైస్కూల్ యాజమాన్యం, డైరెక్టర్లు అంజనేయ ప్రసాద్, చాందిని వెంకటజ్యోతి, చైర్మన్ ఉదయచంద్రరావు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



## అలరించిన కవి సమ్మేళనం

చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చీరాలలో సోమవారం స్థానిక శాఖాగ్రంథాలయంలో జరిగిన కవిసమ్మేళనం ఆహుతులను అలరించింది. కవులు వివిధ అంశాలపై తమ కవితలను విన్పించి అహుతులను అలరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. కవిసమ్మేళనంలో వడలి రాధాకృష్ణ, వై. హేమ సుందరరావు, ఎల్. వెంకటరావు, ఖాసీం, రూపాదేవి, ద్రాక్షాయని, కృష్ణ చైతన్య, కర్ల సుబ్బారావు, ప్రజాగాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. కవిసమ్మేళనానికి డాక్టర్ బీరం సుందరరావు వ్యాఖాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా చీరాల కళాంజలి అధ్యక్షులు కోడూరి ఏకాంబరేశ్వర బాబును, కవులను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ అంగలకుదుటి ప్రసాద్, సుబ్బరామయ్య, హరిప్రసాద్, మునీరుల్లాఖాన్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలని గ్రంథాలయ అధికారి ఎన్. విజయలక్ష్మి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిజాంపట్నం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనపు అలవాటును పెంపొందించి, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే వేదికగా ఈ పోటీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత పుస్తకాల పట్ల ఆసక్తిని పెంచుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కుష్ఠు బాధితులను గుర్తించాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు కుష్ఠువ్యాధి నివారణకు బహుళ ఔషధ చికిత్స అందుబాటులో ఉందని కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి 30 వరకు ఆశ, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కుష్ఠువ్యాధిపై అవగాహన, స్పర్శ లేని రాగిరంగు మచ్చలను గుర్తించి అలాంటి వారిని వైద్యశాలకు తరలించి వైద్యపరీక్షలు, చికిత్సలు అందిస్తారని చెప్పారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొల్లూరు గ్రామంలో వైద్యసిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట సాయి, సిహెచ్ఓ విజయలక్ష్మి, హెచ్ వి రాజ్యలక్ష్మి, మరియు ఏఎన్ యమ్స్, ఆశాలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవస్థానంలో అన్నప్రసాదం





పామూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలో వెలసి ఉన్న హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం సిఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, ధర్మపత్ని స్వర్గీయ సావిత్రి కుమారులు వెంకట సాయి విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట శివ సాయి కుమార్ రెడ్డి, అక్కయ్య మహాలక్ష్మమ్మలతో కలిసి స్వామివారికి, శివ స్వాములకు, వెంకటేశ్వర స్వామికి, ఆంజనేయ స్వామివారికి అన్నప్రసాద వితరణ చేశారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి బోయిళ్ళ నారాయణరెడ్డికి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవాధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, చైర్మన్ గుత్తి వెంకటరాజ, కావిటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17న బోయిళ్ళ కుటుంబ సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా నరసింహులు, వరికూటి నరసింహస్వామి, తోట రవి, నీరుకట్టు నాయబ్ రసూల్, కంబాల రోశయ్య, ఓగూరి నరసింహారావు, మాల ధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయనికి విద్యుత్తు కీలకం



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం వ్యవసాయ రంగం, ఇంతగా పెరగటానికి విద్యుత సరఫరా ఎంతో కీలక. పంటలు పండించడానికి పశువుల మేత పెంపునకు, విద్యుత ఎంతో ప్రాధాన్యతాంశం అని మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మండలంలో 10,450 పైగా పంట బోర్లు ఉన్నాయని, వాటి ద్వారా సరాసరిన 20000 ఏకరం. పైగా కీలక దశల్లో నీటి సరఫరా అందుతున్నాయని, ఒక బోరు క్రింద షుమారుగా 2 నుండి 8 ఎకరాలు నీటి సరఫరా చేసుకో గల్లుతున్నారని ఏవో తెలిపారు. విద్యుత నిరంతరాయంగా, విడతల వారిగా 9 గంటల పాటు ప్రభుత్వం నాణ్యమైనవిద్యుత్ అందించడం. ఎంతో కీలక అంశంగా ఉంటుందని, మరియు వివిద పద్ధతులను పాటించి, నీటిని వృధాకాకుండా చూసుకునే మార్గాలు అన్వేషించాలని, వ్యవసాయ భోర్లు 365 రోలు పంటలు పండించు కో వడానికి రైతులకు ఉపకరిస్తున్నాయని ఏవో తెలిపారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం నాడు "58 వ గ్రంథాలయ వారోత్సవాలు 4 వ రోజు "కవి సమ్మేళనాలు, రచయితల సందేశం " స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో గ్రంథపాల కుడు ఆళ్ల భాస్కరరావు ఆధ్వర్యం లో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. స్కూల్ హెడ్మాస్టర్ గారు, ఉమాపతి గారు మాట్లాడుతూ ప్రముఖ కవులు గురించి, విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయం యొక్క అలవాటు ఎంతో అవసరం అని, ప్రతీ ఒక్కరూ గ్రంథాల యం నకు వెళ్లి,నాన్ని పెంపొందించుకోవాలని కోరారు. తదుపరి స్కూల్ హెడ్మాస్టర్. ఉమాపతి గారిని గ్రంథపా లకుడు శాలువాతో సన్మానిం చడమైనది. మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, సాయి వికాస్ స్కూలు విద్యార్థిని విద్యార్థులకు, వ్యాసరచన, కుర్చీలాట, స్కిప్పింగ్, తదితర ఆటల పోటీలు నిర్వహిం చడమైనది. ఉమాపతి గారు, వేం కటేశ్వర రెడ్డి గారు , లతా మేడమ్, ధనలక్ష్మి మేడమ్, రజిత మేడమ్, అనిత మేడమ్, సులా మితి మేడమ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఊరికి వెలుగు దిక్సూచి గ్రంథాలయం

అద్దంకి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అద్దంకి గ్రంథాలయ శాఖ వద్ద ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరో గ్రంథాలయ ఉద్యమం అద్దంకి శాఖ సౌజన్యంతో నాలుగవ రోజు కవి సమ్మేళనం, రచయితల సందేశాలు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు నిర్వహణలో జరిగినది. డాక్టర్ యు దేవపాలన మాట్లాడుతూ ఊరికి వెలుగునిచ్చేది చరిత్రను తెలియజేసేది దిక్సూచి లాంటి గ్రంథాలయమే అని దేవపాలన అన్నారు. శతావధాని నారాయణ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రంథాల చరిత్ర ఆధారాలతోటే ఈరోజు ఈ టెక్నాలజీ అభివృద్ధి చెందినదని అయితే చరిత్ర ఆధారులను మరవరాదని,, పుస్తకపటన అభిరుచి లక్ష సాధనకు ఏకైక ఆయుధమని నారాయణ బాలసుబ్రమణ్యం అన్నారు. సాహిత్య అభిమానులను సముచిత రీతిలో ప్రోగ్రాం ఆర్గనై జర్ మన్నం త్రిమూర్తులు సత్కరించినారు. గ్రంథాలయ శాఖ అధికారిని సిహెచ్ వి ఎల్ వసుంధర దేవి, అన్నమనేని వెంకట్రావు చుండూరు సుగుణ రావు, వారణాసి రఘురాం శర్మ, పుట్టం రాజు శ్రీరామచంద్ర మూర్తి, శ్రీమన్నారాయణ తాళ్లూరు బాబు రావు, భువనేశ్వరి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయునికి వెండి కిరీటం బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి 1.250 కేజీల వెండి కిరీటాన్ని ఒంగోలు వాస్తవ్యులు మేడికొండ మోహన్ రావు ధర్మపత్ని రమాదేవి లు ఆలయ పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావు కు అందించారు. దీని విలువ 1.52 లక్షలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బత్తుల చంద్రశేఖర్, ఆలయ అర్చకులు ఆచార్యులు పాల్గొన్నారు.

## లైన్‌మెన్ చిన్నకు మాతృవియోగం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ విద్యుత్ లైన్ మెన్‌గా పనిచేస్తున్న కట్టా వాదాకు చెందిన చిన్న అమ్మగారైన యారం విజయమ్మ (80) ఈ రోజు తెల్లవారు జామున చనిపోయారు. అంత్యక్రియలు కట్టావాదాలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.





# కనులపండువగా నారాయణస్వామి మాహాపుష్పయాగం

సిఎస్ పురం,మేజర్ న్యూస్:ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు కార్తీకమాసం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణ స్వామివార్ల మాహాపుష్పయాగం ఆదివారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా సాయంత్రం దేవస్థానం అర్చకులు యం.ప్రసాదు శర్మ అధ్వర్యంలో వివిధరకాల పుష్పాలతో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం వివిధరకాల హారతులు ఇచ్చి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివార్లను ఊరేగింపుగా కళామండపం వరకు తీసుకువెళ్లారు. అనంతరం స్వామివార్లకు దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి శ్రీగిరిరాజ నరసింహాబాబు,ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో వేదపండి తులు ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం మేళతాళాలు భక్తుల గోవిందనామస్మరణల మధ్య వివిధరకాల పూలతో శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్లకు పుష్పాభిషేకం నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. పుష్పయాగం సందర్భంగా దేవస్థానం పరిసరాలు వేలాదిమంది భక్తులతో సందడి నెలకొనగా చిన్నారులచే కోలాటం నృత్యప్రదర్శన విశేషంగా ఆకర్షించింది. స్థానిక పోలీసులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు,ధర్మకర్త కె. చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల ఉపాధిని కాపాడాలని ఎమ్మార్వోకు వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికసంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి గిద్దలూరు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలలో కేంద్రీకృత వంటశాలలు ఏర్పాటు చేసి ఈ వంటశాల నుండి మున్సిపల్ పట్టణ కేంద్రాలకు చుట్టూ ఉన్న పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని చూస్తుందన్నారు. ఈ వంటశాల గిద్దలూరు బాయ్స్ హైస్కూల్ నందు ఏర్పాటు చేయాలని ప్రపోజల్ ఉందని అన్నారు. కేంద్రీకృత వంటశాల ఏర్పాటుచేయడంతో గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో



విద్యార్థులు యొక్క సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. కేంద్రీకృత వంటశాలల ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని నాణ్యమైన భోజనాన్ని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ద్వారా అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను 20 రూపాయలకు పెంచాలని, ప్రతి నెల మొదటి వారంలో బిల్లులు, గౌరవేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి నరసింహులు మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఎన్ లక్ష్మీదేవి, ఏ కుమారి, టి నర్సమ్మ, కె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవో గంగాధర్ బాధ్యతల స్వీకరణ


వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గత ఆరు సంవత్సరాలు యాఎంపీడీవోగా సోమవారం రెగ్యులర్ ఎంపీడీవోగా ఆయన రావడం పట్ల ప్రజలుగా గంగాధర్ బాధ్యలు స్వీకరణ ఆయన కర్నూల్ జిల్లా డివిజ నల్ పంచాయతీ ఆఫీసులో ఏవోగ పని చేస్తూ పదో న్నతి పై వెలిగండ్ల ఎంపీడీవోగా సోమవారం బాధ్యలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యలు సత్వరమే అమలు జరిగేలా కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీక రించిన నూతన ఎంపీడీవోను మండల పరిషత్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు మండల టిడిపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.



## నగర విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షునిగా మానేపల్లి గోవిందచారి ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్షులుగా మానేపల్లి గోవిందచారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఒంగోలు కాఫీ బార్‌వెనుక ఉన్న విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో మానేపల్లి గోవిందచారినీ నగర కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతులూరి శివ బ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి కందుకూరి దక్షిణామూర్తి, కోశాధికారి కొత్తపల్లి సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడ కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిసేటి నాగబ్రహ్మం, అధికార ప్రతినిధి సత్తెనపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు పూసపాటి నాగేంద్ర సాయిబాబు, చోడ నాగరాజు కందుకూరి మాధవాచారి, చింతలపూడి వీర బ్రహ్మచారి, కార్యదర్శులు కొండేపి శంకర్, వల్లూరి మహేష్, పూసపాటి నరసింహారావు పోతకమూరి శ్రీనివాసులు, కందుర్తి ఆంజనేయులు, కమిటీసభ్యులు జంపని శ్రీనివాసరావు, అల్లూరి మారుతి శేష బ్రహ్మం, మచ్చ సుబ్బయ్య, శిరమని సుధాకర్, ఇంకొల్లు మధుసూదనాచారి, నందిపాటి వెంకటేష్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా జిల్లాఅధ్యక్షులు పీఎస్ బాబు కళ్యాణమండపం కమిటీ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం సోడా శ్రీనివాసరావు మంచాబాబు మానేపల్లి గోవింద చారినీ శాలవాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బొజ్జ వారికి వివాహ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద ముప్పాళ్ళపాడు గ్రామానికి చెందిన బొజ్జ యేసు సుశీలమ్మ గార్ల కుమారుడు బొజ్జ మరి బాబు సుచిత్రల వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి వధూవరులను అక్షింతలు వేసి దీవించారు అనంతరం గిఫ్ట్ ను హుకరించారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య తెలుగు రైతు అధ్యక్షులు కందల వెంకటసుబ్బారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ వేసపోగు రాజేష్ కోట గుండ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి సుంకిసాల కృపారావు దాసల్లపల్లి టిడిపి నాయకులు గట్ల కృష్ణారెడ్డి కుందురు శ్రీనివాసుల రెడ్డి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

# వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలపై పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల ప్రకటనపై రూపొందించిన వాల్ పోస్టర్స్‌ను సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, మార్కెటింగ్ శాఖ ఎడి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్థసారథి, కళావతి, మార్క్ ఫెడ్‌డిఎం హరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి :తహసీల్దార్

పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సింగారావు అన్నారు. పంగులూరులోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఐదు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ పి.సింగారావు తెలిపారు. వీటిలో భూమి కొలతలకు మూడు



అర్జీలు, భర్త సర్టిఫికెట్లకు రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరయ్యి సమస్యలను పరిష్కరించు కోవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు.

RISE Krishna Sai Prakasam Group of Instititions (Autonomous)
(Approved by AICTE & Affiliated to JNTUK, KAKINADA)
NH-16, Valluru- 523272,Ongole, Prakasam District, A. P.
Webs : www.risekrishnasaiprakasamgroup.edu.in // Ph: 9502835678, 8790145555

NATIFICATION FOR MANAGEMENT QUOTA (Cat-B) AND SPOT ADMISSIONS FOR THE ACADEMIC YEAR 2025-26 IN M.Tech.

All the Students who are seeking admission in to M.Tech., under Management quota (Cat-B) / Spot Admission in RISE Krishna Sai Prakasam Group of Institutions are informed to apply at our College office along with all relevant documents in original with one set of xerox copies by 4.00 PM on / before 20-11-2025.

| Programme M.Tech | Management Quota | Spot | |
|---|---|---|---|
| | | OC | EWS |
| AI&ML | 3 | 04 | 01 |
| VLSI&ES | 3 | 08 | 01 |


Admissions under Cat-B /Spot Admissions will be done as per the guidelines of APSCHE & State Govt. Rules

Sd/- Secretary & Correspondent

సూర్య www.suryaa.com



# ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి తోడ్పాటు: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు .కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత, అవసరమైన వైద్య సేవల విస్తరణ, పరికరాల లభ్యత వంటి ప్రజా ఆరోగ్య సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించి, ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల సంఖ్యను తక్షణం పెంచాలని,అత్యవసర సేవల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.అదే విధంగా, కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో దయాలసిస్ సెంటర్‌కు నూతన భవనం కేటాయించినందుకు మంత్రివర్యులకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కనిగిరి పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు నూతన భవనం దోహదం చేయనుందని తెలియజేశారు. అంతేకాకుండా రోజూ జరిగే దయాలసిస్ కంటే మరింత మందికి దయాలసిస్ సేవలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు.ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితో పాటుగిద్దలూరు ఎమ్మెల్యే ఎం అశోక్ రెడ్డి,యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కూడా ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలానికి చెందిన ఆరుగురు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు చేయించుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కుచ్చెళ్ళపాడు గ్రామం కు చెందిన ఆకాశం శివనారాయణ కు రూ. 89,928 లు,చావలి భ్రమరాంబ కు రూ. 23,795 లు,వేమూరు గ్రామ నివాసి వల్లూరి వెంకటప్రసాద్ కు రూ 42,292 లు,చావలి గ్రామం కు చెందిన గుడెంసెట్టి వరాల కు రూ 40,184 లు, కోడివప్ర గ్రామంకు చెందిన పులివర్తి మధుమతి కి రూ 25, 000లు,పెరవలి గ్రామ నివాసి గుంటూరు అనిల్ బాబు కు 22,114 లు మొత్తం రూ 2,43,313 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు సోమవారం అందించారు.



## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ గోడపత్రాల ఆవిష్కరణ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగానే నిర్వహించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన గోడపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. మిషన్ వాత్సల్య పథకం కింద దత్తత ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి నవంబర్ మాసంలో దత్తత మాసోత్సవాలు జరుగుతాయన్నారు. గతంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా దత్తత నిర్వహిస్తుండగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడిచే కారా ద్వారా ఈ ప్రక్రియ సాగుతుందన్నారు. చెత్త కుండీలు, చెత్త కుప్పలు, కాల్వలు, చిల్ల చెట్ల వద్ద పడవేసిన అనాధ శిశువులను శిశు గృహంలో ఆశ్రయం కల్పిస్తున్నట్లు చెప్పారు. వారిని దత్తత ఇవ్వడానికి కారా ద్వారా ప్రక్రియ చేపడతామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, తదితరులు పాల్గొన్నారు.




## పశురైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం పశురైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు టిడిపి నాయకులు అన్నారు.సోమవారం పశురైతులకు రాయితీపై అందిస్తున్న పశు పులదాణాను మండలంలోని డిజిపేట, బోయమడుగుల రైతుసేవా కేంద్రాల్లో రైతులకు టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిజిపేట పశువైద్యశాలలో డిజిపేట పంచాయతీ మాజీసర్పంచ్, టిడిపి నాయకురాలు గోదాసుబాలసుబ్బమ్మ,టిడిపి నాయకులు నన్నసాని మహాలక్ష్మయ్య రైతులకు అందజేశారు. అదేవిధంగా బోయమడుగుల రైతుసేవా కేంద్రంలో టిడిపి క్లస్టర్ కె.వెంకటకొండయ్య,టిడిపి నాయకులు ఆవుల మహాలక్ష్మయ్య పలువురు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, శివాలయం చైర్మన్ బొగ్గు వెంకటరామయ్యలు ఆదివారం రాత్రి మార్కాపురం లోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి ,పూల బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది, నిండు నూరేళ్ళ ,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.





## పోలవరంలో లక్ష దీపోత్సవం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో భక్తులు లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మహిళల పెద్ద ఎత్తున పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్భా కుల సీతారామశాస్త్రి పూజా కార్యక్రమం నిర్వహించి లక్ష దీపోత్సవ కార్యక్రమానికి అంకురార్పణం చేశారు. దేవాలయ ప్రాంగణంలో వివిధ రకాల పూలతో శివలింగాకారాన్ని ఏర్పాటు చేసి దీపాలు వెలిగించారు. ముందుగా బ్రహ్మంగారి దేవాలయంలో పూజలు నిర్వహించి లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు.

## గునుపూడి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు





పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక దర్శి రోడ్డులోని గునుపూడి నివాసం వద్ద మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కందులకు భారీగా భాణా సంచ కాల్చి , పూల వర్షం కురిపించి గునుపూడి దంపతులు ఘన స్వాగతం పలికారు. అలాగే శాలువా కప్పి , బొకే అందించి గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది,నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు అన్నదానం, వందమంది అనాథలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి, ముల్లా ఖయ్యూం, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహరున్నీసా బేగం, ఏఎంసీ డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ షహనాద్ బేగం, వీరిశెట్టి సురేష్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేశా, సామి రాజా, భూమా రాంబాబు, గాలి ముట్టి నరసింహారావు, టెంట్ హౌస్ రాము, షేక్ షబ్బీర్, జ్యోతి మల్లికార్జున, కల్లూరి సోమయ్య, తలమల్ల వెంకట్రావు, ముని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిక్షదాతలకు అభినందన సత్కారం



సీఎస్ పురం,మేజర్ న్యూస్,,సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప,శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు సోమవారం సిఎస్ పురం పట్టణం సందుగడ్డకు చెందిన సంగిశెట్టి సుబ్బమ్మ కుమారుడు సంగిశెట్టి శ్రీనివాసులు హేమశ్రీ దంపతులు సంతానం యోషిక, రిషిక బిక్షవసతి కల్పించారు.ఈసందర్భంగా మాలధారణ స్వాములు బిక్షదాతను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అయ్యప్పస్వామి సకల దేవతామూర్తుల అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని మాలధారణ స్వాములు బిక్షదాతలను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో భిక్షదాతలు,మాలధారణస్వాములు,స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలి



గడువులోగా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

'మీకోసం'లో జేసి గోపాలకృష్ణ

అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, పార్థసారథి, జాన్సన్, శ్రీమతి విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ ఎస్‌లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాల న్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాల న్నారు. ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఈపిటిఎస్ వెబ్ సైట్‌లో ప్రతి రోజు అప్ లోడ్ చేయాలని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఉభయ దేవాలయాలు దర్శించుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మార్కాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కార్తీక సోమవారం రోజున శ్రీ పార్వతీ సమేత స్వామి వారిని శ్రీమతి బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించవచ్చిని దర్శించవచ్చిన సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు విశ్వం నారాయణశర్మ పాలంక ప్రసాద్ శర్మలు ఎమ్మెల్యేకు మేళ తాళాలతో సాదరంగా స్వాగతం పలికారు అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం చేసి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు అదేవిధంగా శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో కూడా మేళతాళాలతో పూలమాలలు వేసి స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమపూజలు చేసి తీర్థ ప్రసాదాల నుంచి ఆశీర్వదించారు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాదులు దేవస్థానం శేషవస్త్రాలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అందజేశారు.

## కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్:మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆదివారం రాత్రి మార్కాపురం లోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి ,పూల బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది, నిండు నూరేళ్ళ ,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.. కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నిర్మామహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎస్ జిలాని భాష, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.





# వివాహ వేడుకలకు హాజరైన మంత్రి గొట్టిపాటి

బల్లికురవ మేజర్‌న్యూస్: బల్లికురవ మండలం లో పలు గ్రామాల్లో సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ముందుగా గుంటుపల్లి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో చల్లగుండ్ల వెంకట స్వామి వారి కుమారుడు వివాహం ఇటీవలే జరుగగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులు వీర కోటేశ్వర రావు, హరితలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నల్లబొక్కలపాడు గ్రామంలో గుత్తా



రోశయ్య-నాగరాజ దంపతుల కుమారుడు వివాహం ఇటీవలే జరుగగా నేడు రిసెప్షన్ సందర్భంగా మంత్రి హాజరై నూతన వధూవరులు త్రివిక్రమ్-నవ్య లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నక్కబొక్కలపాడు గ్రామంలో యామల వీరకోటేశ్వరరావు కుమార్తె వివాహం ఇటీవలే జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధువు ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు గ్రామ నాయకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


## శరణు ఘోషతో మారుమోగిన పోలవరం శంకరాపురం



ముండ్లమూరు మేజర్ న్యూస్. అయ్యప్ప స్వామి శరణు ఘోషతో పోలవరం శంకరాపురం గ్రామాలలో మారుమ్రోగింది. అయ్యప్ప స్వామి మాల ధరించి నియమనిష్టలతో దీక్షబూని 41 రోజులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలుస్తూ పూజలు నిర్వహిస్తూ సోమవారం ఇరుముడి కట్టుకొని శబరిమలైకు స్వాములు బయలుదేరారు. గ్రామాల్లో ఇళ్ల వద్ద నుండి మేళతాళ లతో ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో గురు స్వాములు చేత ఇరుముడిలు కట్టించుకొన్నారు. శంకరాపురంలోని అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు ఇరుముడి కట్టించుకొని గ్రామంలోని డి. జె మేళతాళల నడుమ ఊరేగింపుగా నాభిశిల పోలేరమ్మ తల్లి ఆంజనేయస్వామి అద్దంకి నాంచారమ్మ తల్లి నాగర్పమ్మ దేవాలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మేడికొండ శంకర్రావు చిన్న గురు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అదేవిధంగా పోలవరంలో నాభి శిల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద గంగా భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయంలో వరద గోపాల స్వామి సాయిబాబా దేవాలయాల్లో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

# భైరవకోనలో ప్రముఖుల పూజలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు సోమవారం తెల్లవారేసరికి భైరవకోన చేరుకుని జలపాతం వద్ద స్నానాలుచేసి అనంతరం దేవస్థానం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా సోమవారం ఉదయం శ్రీత్రిముఖభర్గులేశ్వరస్వామి కాలభైర వేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలకు ప్రత్యేక అభిషేకం



నిర్వహించి విశేష అలంకరణ చేసి కుంకుమార్చన ఇతర పూజలు నిర్వహించారు. భక్తులకు పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకులు (చైర్మన్)ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులు కల్పించారు. ఈసందర్భంగా నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, టిడిపి నాయకులు దొరతిరపతయ్య, సారె వెంకటసుబ్బయ్య, జమకాల బ్రదర్స్, యం.వెంకటరాజు అదేవిధంగా మండల వైసిపి నాయకులు, ఎంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న దంపతులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించగా దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం మార్కాపురం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా 4వ రోజు గ్రంథాలయ ఉద్యమకారులు అయిన ఎస్. ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం వారి చిత్ర పటాలకు, ఓ.రవి శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, శేషు కుమార్, లెక్చరర్ ఆదినారాయణ ఉపాధ్యాయులు వారు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సాధన కాలేజీ విద్యార్థులు, జార్జి ఫారంసీ కళాశాల విద్యార్థులు,గాయత్రి కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అవినీతిపై విచారణాధికారిని నియమించాలి

### 'మీకోసం'లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సత్యనారాయణ వినతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామం లోని వేణుగోపాలస్వామి ఆలయంలో గత దశాబ్దకాలంగా జరిగిన అవినీతిపై ప్రత్యేక అధికారిని నియమించి విచారించాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాగులూరి సత్యనారాయణ కోరారు. ఆ మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు సోమవారం గ్రీవెన్స్లో అర్జీల ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలంగా ఆలయ జమాఖర్చులకు సంబంధించి రికార్డులు సైతం సక్రమంగా లేవన్నారు. అయితే నగదు మాత్రం రికవరీ కాలేదు. ఉప్పుగుండూరు గ్రూపు దేవాలయాల పరిధిలో భారీగా అక్రమాలు చోటుచేసుకొన్నా, ఆశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడం గమనార్హం. కలెక్టరైనా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని డిసెంబర్ 6వ తేదీన దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆర్డీవో ఓబులేసు ఆవిష్కరించారు. ప్రకాశం భవనంలోని ఆయన ఛాంబర్‌లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ చప్పిడి వెంగలరావు, దళిత సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బంగారం, మాదిగ చైతన్య వేదిక కన్వీనర్ దిలీప్, మాల యువసేన ఆర్గనైజర్ టీంకు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందుల పుట్టినరోజు సందర్భంగా సకల మాల ధారణ స్వాములకు అన్నదానం



పొదిలి, మేజర్‌న్యూస్:మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం శివాలయంలో సకల మాల ధారణ స్వాములకు టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, మండల యువ నాయకులు పాశం నరసింహారావులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల టిడిపి యువ నాయకులు పుట్టా నారాయణ, సకల మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆదివారం రాత్రి మార్కాపురంలోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి, పూల బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాష, విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సాయిబాబా ఆలయం 28వ వార్షికోత్సవ వేడుకలు

బల్లికురవ మేజర్ న్యూస్:బల్లికురవ మండలం నక్కబొక్కలపాడు గ్రామంలో సోమవారం సాయి బాబా ఆలయం 28వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సంకీర్తన, బాబా వారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు మరియు మంగళ హారతులు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సాయిబాబా వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు బాబావారు ప్రత్యేక అలంకారంతో వచ్చిన భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఇమాంసా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల పుట్టినరోజు వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విశ్వనాథపురం సెంటర్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కందులకు ఇమాం సాహెబ్, కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి, బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది,నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, ఐ కాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి



బెల్లంకొండ విజయలక్ష్మి, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి, ముల్లా ఖయ్యూం, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహరున్నీసా బేగం, ఏఎంసీ డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ షహనాజ్ బేగం, వీరిశెట్టి సురేష్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేశా, మహమ్మద్, షేక్ కరీమున్, షేక్ జిలాని, రఫీ, సందాని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూర్ఛ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలి

### జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మూర్ఛ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి వారిలో అవగాహన నింపి చైతన్యం పెంచాల్సిన బాధ్యత వైద్య రంగంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. ఎస్ మాణిక్య రావు పిలుపునిచ్చారు. ప్రపంచ మూర్ఛ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూర్ఛవ్యాధి గురైన వారి పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వారి చేతుల్లో తాళాలు పెట్టడం పరిపాటి అయిపోయింది అని అల కాకుండా వారి నాలుకపై ఒత్తిడి పడకుండా పల్లకు మధ్యలో ఎదైన గట్టి వస్తువు వుంచల్నారు. జిజిహెచ్ న్యూరాలజి విభాగం ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. నురలజి విభాగం వైద్యులు డా నటరాజ్, డా. ఎస్. హరి ప్రజల అందేహాల్ని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సూపరిండెంట్ డా



ఏడుకొండల రావు, డా ప్రభాకర్, సిఎస్ఆర్ఎంవో డా. మాధవి లత, న్యూరాలజి విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన సోపానాలు లాంటివని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు సిహెచ్ కోటేశ్వరరావు అన్నారు. సోమవారం శాఖా గ్రంథాలయం కొత్తపట్నం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయం మీద ఒక కవితను వివరించారు. గ్రంథాలయల ఉపయోగాలు గురించి విద్యార్థులకు చెప్పారు. సెల్ ఫోన్ వద్దు పుస్తకం ముద్దు అని సెల్ ఫోన్ వల్ల ఉపయోగాలు నష్టాలు పుస్తకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ప్రతిరోజు పుస్తకపఠనం అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులచే పద్యాలు కవితలు చెప్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సి. హెచ్. అజయ్ బాబు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పి.శ్రీను, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్‌న్యూస్ : మండలంలోని సజా పురం గ్రామానికి చెందిన తేల్లప్రోలు సుబ్బారావు కుమారుని వివాహం ఇటీవల జరుగగా సోమవారం వారి ఇంటికి వెళ్లిన మంత్రి గొట్టిపాటి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేల్లప్రోలు రమేష్ బాబు చేవూరి వాసురెడ్డి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం: కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల

అర్జీదారులకు కడుపునిండా భోజనం పెట్టడం సంతోషదాయకమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన అర్జీదారులకు రెడ్ క్రాస్, కలెక్టరేట్ ద్వారా కలిసి ఉచితంగా భోజనం అందిస్తున్న కార్యక్రమాన్ని కలెక్టర్ వినోద్ కుమార్ సోమవారం పరిశీలించారు. 180 అర్జీలు రాగా, వారితో పాటు వచ్చిన ఇద్దరు, ముగ్గురికి భోజనం అందించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కలెక్టరేట్ నుండి అందిస్తున్న ఆర్థిక సహాయం ద్వారానే రెడ్ క్రాస్ సమస్త ఉచిత భోజనాన్ని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహిస్తున్నా మన్నారు. భోజన పదార్థాలను పరిశీలించారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా అంటూ... భోజనం చేస్తున్న





అర్జీదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చాలినంత వడ్డిస్తున్నారా, అన్నం, కూరలు రుచిగా ఉంటున్నాయా... అని ఆరా తీశారు. ఏ ప్రాంతాల నుంచి అర్జీ ఇవ్వడానికి వచ్చారు అంటూ పలువురుని అడిగి తెలుసుకున్నారు. వడ్డిస్తున్న ఆహార నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. అక్షయపాత్ర నుంచి తెప్పించిన నాణ్యమైన, రుచిగల ఆహారాన్ని అర్జీదారులకు ఇస్తున్నామని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి సోమవారం 300 నుంచి 400 మంది వరకు ఉచితంగా భోజనం పెడుతున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని వివరించారు. ప్రజల కోసం రెడ్ క్రాస్ సంస్థ మున్ముందు ఇలానే పని చేయాలని కలెక్టర్ సూచించారు.



## రోటరీ ఆధ్వర్యంలో అన్నదానం

మార్టూరు,మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రొటీరియన్ పుచ్చకాయల సుబ్బరామయ్య పుట్టినరోజు సందర్భంగా మార్టూరు గ్రామంలోని వెంకయ్య ఆశ్రమం నందు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివ రావు,కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, డాక్టర్ కొర్రపాటి సుబ్రహ్మణ్యం, తన్నీరు రాజేష్ పాల్గొన్నారు.



## తహసీల్దార్ ప్రభాకరరావుకు సత్కారం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండల తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు జన్మదినం సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని కేక్ కట్ చేసి దుశాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పేదల తహసీల్దార్‌గా పేరుగాంచిన ప్రభాకరరావు నిండునూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, నక్కా కాంతారావు, కొణిదల విజయ్ బాబు పాల్గొన్నారు.



## కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రం థాలయ వారోత్సవాలు లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. అధ్యాపక బృందం గ్రంథాలయ ఆవశ్యకతను గురించి విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన చందోలు గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని చందోలు గ్రామ నివాసి అలీ బేగ్ పూరి గుడిసె ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. సోమవారం ఉదయం సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాధితులను ఆదుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు పిట్టల వాని పాలెం టిడిపి మండల కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా దగ్ధమైన గుడిసెను పరిశీలించి అగ్ని ప్రమాద బాధితుల కుటుంబానికి



నిత్యవసర సరుకులు అందిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్, బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి.ఖాసీం, డిసిసి ఉపాధ్యక్షులు ఇస్మాయిల్,పిట్టలవానిపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు హుస్సేన్ బేగ్(దాదా) టిడిపి నాయకులు బాజీ, సలీం,విఆర్వో సుభాని తదితరులు ఉన్నారు.

## గణపేశ్వర స్వామికి కార్తీక మాస పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గణపవరానికి పశ్చిమ దిశలో స్వయంభూగా వెలసిన శ్రీ గణపేశ్వర స్వామికి కార్తీక సోమవారం చివరి రోజు కావడంతో భక్తులు బ్రహ్మ ముహూర్తంలో నాలుగున్నర గంటలకు ఆలయానికి చేరుకుని చలిలోనే శివ శివ అంటూ చ న్నీటి స్నానం చేసి స్వామివారికి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి మహాన్యాస పూర్వక పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు ఈ కార్యక్రమాన్ని అర్చకులు కె. సాయి వేదమంత్రాలతో భక్తులచే శివలింగాన్ని ఆవుపాలతో పెరుగుతో తేనెతో పసుపు కుంకుమలతో గంగాజలముతో స్వామివారికి అభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో



గణపవరం గ్రామంలోని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి అలంకరణలు చేసి ఆవునితో దీపం వెలిగించి కార్తిక సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు ఇక్కడి స్వామివారు బ్రహ్మ సూత్రములు కలిగిన శివలింగం కావడంతో భక్తులు పూజలు నిర్వహించారు.

## కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి


రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యారంగపరంగా రేపల్లె డివిజన్ ఎంతగానో అభివృద్ధి పథంలో నడుస్తుందని దానికి అనుగుణంగా కేంద్ర విద్యాలయం ట్రిబుల్ ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలను నెలకొల్పాలని పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ రామలక్ష్మికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ఎల్కేజీ నుంచి పేజీ వరకు కళాశాలలు ఉన్నాయని విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందిందుకు కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల కూడా డివిజన్ లో చాలా అవసరం అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్ని సదుపాయాలు కలిగిన డివిజన్లో కేంద్ర ప్రభుత్వ విద్యాలయాలు నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లూరి సాయి కృష్ణమాచార్యులు, కొడాలి ఆనంద్, కె నటరాజ్, గుంటి సాంబశివరావు, యార్లగడ్డ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆటల పోటీలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా సోమవారం నాలుగవ రోజున స్థానిక గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో కవి సమ్మేళన రచయితల సందేశాలు పద్యాలు మరియు మ్యూజికల్ రన్నింగ్ పోటీలు నిర్వహించినట్టు ఆమె సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యా యురాలు జయలక్ష్మి డి ధనలక్ష్మి పాల్గొన్నారు.





## చెన్నకేశవులస్వామి కొలుపుల్లో టిడిపి నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో వెలసి ఉన్న చెన్నకేశవుల స్వామి కొలుపుల సందడి సోమవారం గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గ్రామ సర్పంచి దారపనేని కొండబాబు ఆహ్వానం మేరకు పామూరు మండల టిడిపి నాయకులు స్వామివారి సన్నిధికి చేరుకుని భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పామూరు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), దారపనేని రాజా, వేమూరి నవీన్, మన్నం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




## హిందూపురం సంఘటన హేయమైన చర్య: వైసిపి

బాపట్ల, మేజర్‌న్యూస్:హిందూపురంలో వైసీపీ కార్యాలయం పై టిడిపి రౌడీ మొక్కలు దాడికి నిరసనగా బాపట్ల జిల్లా కేంద్రం అయినా బాపట్ల పట్టణంలో సోమవారం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా ఇన్చార్జి మేరుగా నాగార్జున, బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి, రేపల్లె వైయస్సార్సీపి పార్టీ ఇంచార్జి ఈ ఊరి గణేష్ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జోగి రాజా నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేరుగా నాగార్జున మాట్లాడుతూ హిందూపురం కోటమే నేతలు ఇటువంటి కక్షపూరిత చర్యలకు పాల్పడడం దారుణమని, దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.




## కదిరిబాబురావు వ్యవసాయ విద్యార్థుల స్వచ్ఛసేవ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ అభ్యసనలో భాగంగా జాతీయసేవా పథకం ప్రత్యేక శిబిరంలో మూడవరోజు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శీలంవారిపల్లె గ్రామంలో రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు చెత్తాచెదారం తొలగించారు. అనంతరం కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు బాధ్యతగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర సాధనకు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అందుబాటులో యూరియా బస్తాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం సచివాలయానికి యూరియా బస్తాల లోడు చేరింది. యూరియా అవసరం ఉన్న రైతులు సచివాలయం అగ్రికల్చర్ విభాగాన్ని సంప్రదించాలని చల్లారెడ్డి పాలెం టిడిపి గ్రామ అధ్యక్షుడు కీర్తి పూర్ణ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరియా బస్తాలు పొందాలని సూచించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల







## వనభోజన మహోత్సవంలో యువ పారిశ్రామికవేత్త శిద్ధా సుధీర్‌కుమార్

దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామతీర్థంలో వనభోజన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి యువ పారిశ్రామికవేత్త శిద్ధా సుధీర్‌కుమార్ హాజరుకాగా ఆర్యవైశ్య సంఘం నాయకులు సాదర స్వాగతం పలికారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆర్యవైశ్యులతో కలసి వన భోజనంలో పాల్గొన్నారు. అనంతరం సభలో ఆర్యవైశ్యులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ళ హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల,జిల్లా నాయకులు, ఆర్యవైశ్య మహిళా కార్యదర్శి కనమర్లపూడి లక్ష్మిమోహన్, జనరల్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసరావు, సింగంశెట్టి మల్లి, సూర్యమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు శిద్ధా సుధీర్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు.

# వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే ఏలూరి భేటీ

### నల్లబర్లీ అదనపు కొనుగోలుకు చర్యలు - పెండింగ్ బకాయిలు, గోదాం అద్దెలు చెల్లించండి

### సానుకూల హామీ ఇచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ - రైతు ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. సోమవారం సచివాలయంలో ఆయనను కలిసి నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నల్లబర్లీ కొనుగోలు - పెండింగ్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల వద్ద పెద్ద మొత్తంలో నల్లబర్లీ నిల్వగా ఉండడం, ఇటీవల వరదలతో పంట తడిసిపోవడం, సేకరణలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సేకరించిన పొగాకు బకాయిలు కోట్లు రూపాయల్లో పెండింగ్‌లో ఉండడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని తెలిపారు. రైతుల జీవనోపాధి దెబ్బతింటోందని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని ఆయన



విజ్ఞప్తి చేశారు. ఈ సీజన్‌లో బర్లీ సాగు నిషేధించినప్పటికీ, రైతుల వద్ద ఇప్పటికే ఉన్న పంటను ప్రభుత్వం నిర్దేశించిన పరిమితికి మించి సేకరించేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. కల్లాల్లో, పంట పొలాల్లో ఉన్న పొగాకు పాడైపోకుండా కొనుగోలు చేసి రైతులను రక్షించాలని కోరారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగుల జీతాలు, గోదాంల అద్దెలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కారణంగా వ్యవస్థ స్తంభించిపోతుందని వివరించారు. వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించారు. అదనపు కొనుగోలు, బకాయిల విడుదల, జీతాలు-అద్దెల చెల్లింపులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## కూటమి పాలనలో జిల్లాకు మహర్దశ



**మొదటి పేజీ తరువాయి** పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక వైసీపీ నేతలు కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.

**డీఆర్‌డీఏ వెలుగు అధికారులతో సమీక్ష**

అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మండలంలోని తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో డి.ఆర్.డి.ఏ వెలుగు జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ వెలుగు ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, సబ్సిడీ రుణాలపై సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, రుణాలు అందించాలన్నారు. లబ్ధిదారులను గుర్తించి రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఈ నెల చివరి లోపు మండలాల వారీగా రుణాల మంజూరు కార్యక్రమాన్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వెలుగు సిబ్బంది పనితీరును అధికారుల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా పనిచేయని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి ఫిర్యాదును సమర్థవంతంగా పరిశీలించాలంటూ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 130 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, పొదిలి సీఐ యం.రాజేష్ కుమార్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పామూరు సీఐ యం.శ్రీనివాసరావు సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.







# అద్దంకి అభివృద్ధికి సహకారం అందిస్తా

**మొదటి పేజీ తరువాయి** రహదారులు, విద్యుత్, తాగునీరు, కాల్వలు వంటి అన్ని సదుపాయాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. టిడ్కో గృహాలు 90 శాతం పూర్తికాగా, పెండింగ్ లో ఉన్న రూ.50 కోట్లతో పూర్తి చేయించి త్వరలోనే గృహ ప్రవేశాలు చేపిస్తామన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొన్ని పనులకు శంకు స్థాపన చేయగా, మరికొన్ని పనులు పూర్తిచేసి ప్రారంభించామన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**33/11 కెవి సబ్‌స్టేషన్ ప్రారంభం**

అద్దంకి పట్టణంలోని ద్వారకానగర్ ప్రాంతంలో రూ.4.60 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా మండలంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం, గోపాలపురం, చక్రాయపాలెం, గ్రామాలతో పాటు





పట్టణంలోని 19, 20 వార్డులలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఆర్డీవో చంద్రశేఖరనాయుడు, విద్యుత్ ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ మస్తాన్‌రావు, తదితరులున్నారు.

**సంపూర్ణ సహకారం అందిస్తా: మంత్రి నారాయణ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడ్కో గృహాలను రానున్న ఏడాది జూన్ లో పూర్తిచేసి ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. పేద ప్రజలందరి కలలు సహకారం చేస్తామన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉండడంతో ఆర్థిక సమస్యలు తలెత్తాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవ జ్ఞానంతో సమర్థంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చెత్త కుప్పలు 85 లక్షల టన్నులు ఇప్పటికే తొలగించామని, త్వరలో అన్నిటిని తొలగించి పర్యావరణ పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు ఇచ్చి సురక్షిత తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రూ.6 కోట్ల నిధులతో అద్దంకి పట్టణ చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. బైపాస్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సత్య ఆనంద్‌పాల్, అద్దంకి కమిషనర్, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

చీరాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు అనుమతులు లేకుండా అనధికారికంగా భవనాలను నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారి కాసా శ్రీనివాసులు అన్నారు. చీరాల పురపాలక సంఘ పరిధిలోని దర్బార్ రోడ్డులో మరో అనధికార నిర్మాణాన్ని సోమవారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకున్నారు. పట్టణంలోని 12 వ వార్డులోని సర్వే నెం.348, 349ల్లో అనుమతి లేకుండా రెండో అంతస్తు పై పెంట్‌హౌస్ నిర్మాణం చేస్తున్నట్లు గుర్తించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు వెంటనే సెంట్రింగ్‌ను తొలగించారు.



ప్రభుత్వంబి.పి.యస్ స్కీమ్ గడువు 31.08.2025 తో ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన లేఖ నెం.1736/2019-పి.ఎల్.జి డిటిసిపి తేది 28.10.2025 ప్రకారం గడువు తర్వాత చేసిన అనధికార నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయబోమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిబంధనలు పట్టించుకోకుండా పెంట్‌హౌస్ నిర్మాణం చేపట్టడంపై అధికారులు వెంటనే దృష్టిసారించి చర్యలు చేపట్టారు. చట్టవిరుద్ధ నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని టిపిఓ శ్రీనివాసులు స్పష్టం చేశారు.



## వైసిపి నాయకుడు పడమటి శ్రీనివాసరావుకు మాతృవియోగం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం తాతావారి పాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,భట్టిప్రోలు వైసీపీ మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు కు మాతృవియోగం జరిగింది. పడమటి తిరుపతమ్మ సోమవారం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు,వైసిపి నాయకులతో కలిసి తిరుపతమ్మ పార్థివ దేహాన్ని సోమవారం సాయంత్రం సందర్శించి ఘన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## పూరిగుడిసె దగ్ధం

### - బాధిత కుటుంబానికి సాయం -

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన చందోలు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని చందోలు గ్రామ నివాసి అలీ బేగ్ పూరి గుడిసె ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. సోమవారం ఉదయం సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాధితులను ఆదుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, మాజీ రైల్వే బోర్డు మెంబర్ ఎస్ ఎస్ మొహసిన్ నియాజి సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా దగ్ధమైన గుడిసెను పరిశీలించి అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. జనసేనపార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా) టిడిపి సీనియర్ నాయకులు సయ్యద్ నిజాం, గ్రామకమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అన్సారీ,చల్లపల్లి యేసోబు,షేక్. రఫీ,హసన్ బేగ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# న్యూ వాటర్ ట్యాంక్ చప్టా నిర్మాణానికి శంకుస్థాపన

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న మరో కీలక రోడ్ అభివృద్ధి పనికి సోమవారం శ్రీకారం చుట్టారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు న్యూ వాటర్ ట్యాంక్ మూడవ లైన్‌లో వాహనాలు రాకపోకలకు పూర్తిగా నిరుపయోగంగా మారిన రోడ్డుకు చప్టా నిర్మాణానికి ప్రముఖ పట్టణ పారిశ్రామికవేత్త షేక్ షంషూర్ సొంత నిధులతో శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, మాజీ కోఆప్షన్ సభ్యులు కాజా రహమతుల్లా, బూత్



ఇంచార్జ్ సలాం షేక్ ఖాజా మొహిద్దిన్, కోడిగుంపల నాయబ్ రసూల్, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ షేక్ మెబిన మౌలాలి, జనసేన పార్టీ నాయకులు యలమందల రహీముల్లా, జిలాని, పఠాన్ ఖాజావలి, షేక్ దిల్దార్, షకీబ్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజుకు చేరిన గ్రంథాలయ వారోత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ మాటూరు రామారావు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అయిన సోమవారం ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు రమాకుమారి తెలుగు భాష యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృభాషను తల్లిలా గౌరవించాలని,తెలుగు భాషకు గొప్ప చరిత్ర సంస్కృతి మరియు సాహిత్యం ఉన్నాయని తెలుగులో మాట్లాడటం దాని సాహిత్యాన్ని చదవటం మరియు ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో తెలుగు భాష ఒకటి అని తెలిపారు. పరభాషలను గౌరవించడమే తెలుగువారి గొప్పతనం అని



ఎందరో కవులు రచయితలు తెలుగు భాషకు ఎన్నో అద్భుతమైన రచనలు చేశారని,వాటిని చదవటం ద్వారా తెలుగు భాషా గొప్పతనాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు తెలుగు పద్యాలు చెప్పడంపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలకు చెందిన 47 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పాఠకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శిఖరం రామకృష్ణ జయంతి వేడుకలు

బాపట్ల, మేజర్,న్యూస్: శిఖరం వారి వీధిలో రామకృష్ణ శత జయంతి ఉత్సవాలు నేడు వారి స్వగృహం నందు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు. శత జయంతి ఉత్సవాల్లో అందరూ పాల్గొనాలని కోరారు. మాట్లాడుతూ శ్రీరామకృష్ణ 1962 సంవత్సరంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు ఆ రోజుల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి బాపట్ల విద్యార్థులు గుంటూరు మరియు విజయవాడ ప్రాంతాలకు తరలి వెళ్లేవారు మన బాపట్లలోనే ఉన్నత విద్య అందించడానికి ఆనాటి కొందరి పెద్దల సహకారంతో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అనే సంస్థను స్థాపించి పలు కాలేజీలను నిర్మించారు. అందులో భాగంగా బాపట్ల పాలిటెక్నిక్



కాలేజీ, ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల, పబ్లిక్ స్కూలు, మొదలైన ప్రముఖ విద్యాసంస్థలు అంతేకాకుండా బాపట్ల బ్రాహ్మణ సమైక్య వ్యవస్థాపక సభ్యులుగా విద్యాసంస్థలకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. వారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తర్లు పాడు, మేజర్,న్యూస్: స్థానిక గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు సెమినార్లు రచయితల సందేశాలు విద్యార్థినివిద్యార్థులకువివరించడం జరిగినది తదుపరి గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకుచిత్రలేఖనం పోటీలువ్యాసరచనపోటీలుబాలికలకు స్కిప్పింగ్ పోటీలు జూనియర్స్ విభాగంలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించడం జరిగినది ఈకార్యక్రమమునకుమండలంలోని విద్యార్థులు 50 మంది పాల్గొనడం జరిగినది వారితోపాటుగాఉపాధ్యాయులు మీర్జా పేట జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు అలాగే మండల పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్, రాహేలు అమ్మ, ఉపాధ్యాయురాలుకృష్ణకుమారి, ఉపాధ్యాయులు, విజయ,పాఠకులు సందర్శకులు పాల్గొనడం జరిగినది రేపు అనగా తేదీ 18/ 11 /2025 మంగళవారం గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ డస్టర్ గేమ్స్ స్కిప్పింగ్ పాటల పోటీలు నిర్వహించబడును ఈ కార్యక్రమములన్ని యుగ్రంథపాలకుడు పీ.వీ.సుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు.



## శాఖ గ్రంథాల వారోత్సవంలో షేక్ షకీలా

గిద్దలూరు, మేజర్,న్యూస్: గిద్దలూరు పురపాల సంఘం పరిధిలోని శాఖా గ్రంథాల యవారోత్సవాల్లో సోమవారం రోజు కవి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు రైల్వే శాఖ సీనియర్ కమర్షియల్ క్లర్క్, శ్రీశ్రీ కళావేదిక ప్రకాశం జిల్లా మహిళా కార్యదర్శి షేక్ షకీలా హాజరై సందర్భంగా మాట్లాడుతూ మనుషులు ఉన్నంత వరకు కవిత్వం సజీ వంగా ఉంటుం దిదని తెలుగు కవిత్వానికి లోటురాదని అలోచింప చేసేశక్తి ద్వారా కవిత్వంలో స్పం దించే లక్షణం సమాజ రుగ్మతలు రూపు మప దానికి కవిత్వంఎంతో అవసరం అన్నారు. ఈసందర్భంగా బాల బాలికలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా వివిధ పాఠశాలల నుండి 60మంది బాల బాలికలు హాజరైనారు.. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకు రాలు ఎన్ .ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యకులు బి.రామిరెడ్డి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి జి కిషోర్ కార్యదర్శి ఎస్టి ఫరూఖ్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు. తిరుపతి రెడ్డి విశ్రాంత పంచా యితీ సెక్రటరీ డి. నారా యణ రెడ్డి విశ్రాంత ఉపా ధ్యాయుడు కవి జి మునల్ రెడ్డి పాఠకులు పాల్గొన్నారు.



## గ్రంథాలయల్లో భాగంగా వ్యాసరచన పోటీలు

బాపట్ల, మేజర్,న్యూస్: పట్టణంలోని శాఖా గ్రంథాలయం నందు విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీస్ పై వ్యాసరచన పోటీలు సోమవారం నిర్వహించారు ఈ పోటీలకు వివిధ స్కూలుకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, ఈ పోటీలకు గ్రంథాలయ అధికారి ఏ శివాజీ గణేషన్ పర్యవేక్షించారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ నేటి సమాజంలో టెక్నాలజీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని దానికి తగ్గట్టుగా విద్యార్థిని విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని తెలిపారు. డిజిటల్ లైబ్రరీస్ వల్ల మనకు కావాల్సిన సమాచారం త్వరగా తెలుసుకుంటామని టైం కూడా మనకు సేవ్ అవుతుందని అందువల్ల ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీస్ కు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

# బొజ్జ వారి వివాహ వేడుకలు తెదేపా నాయకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దాసళ్ళ పల్లి గ్రామానికి చెందిన బొజ్జ యేసు సుశీలమ్మ గార్ల కుమారుడు బొజ్జ మరి బాబు సుచిత్ర ల వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి వధూవరులను అక్షింతలు వేసి దీవించారు అనంతరం గిఫ్ట్ ను హుకరిం చారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు కనిగిరి నియోజ కవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య మండల కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య తెలుగు రైతు అధ్యక్షులు కందల వెంకట సుబ్బారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ వేసపోగు రాజేష్ కోట గుండ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి సుంకి సాల కృపారావు దాసల్లపల్లి టిడిపి నాయ కులు గట్ల కృష్ణారెడ్డి కుందురు శ్రీ వాసుల రెడ్డి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.



## వైసిపి కోటి సంతకాల సేకరణలో నాయకులు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ వైసీపీ అధిష్ఠానం పిలుపుమేరకు మండలంలోని సిఎస్ పురం పంచాయతీ ముండ్లపాడు గ్రామంలో మండల వైసీపీ పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు పులిరామచంద్రారెడ్డి, వార్డుమెంబర్ పులిమాల్యాద్రి అధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రజలకు కరపత్రాలు అందజేసి కూటమి ప్రభుత్వం పేదవిద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడానికి మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వైద్యకళాశాలాల ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకునేవరకు వైసిపి ప్రజాఉద్యమం చేస్తుందని ప్రజలు హర్షించే సుపరిపాలన అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పులిబ్రదర్స్,స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ ఫైల్స్ ఓపెన్ చేయొద్దు



దర్శి, మేజర్‌న్యూస్: పీఎం కిసాన్ ఏపీకే ఆధార్ ఏపీకే ఎస్బిఐ ఏపీకె ఎల్ఐసి ఏపీకె ఫైల్స్ ను తమ ఫోన్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయొద్దని దర్శి సీఐ వై రామారావు కోరారు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే పెట్టుబడి చిట్కాలను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని, తెలియని వ్యక్తులు చేసే ఆకర్షణీయమైన ప్రచారం వెనుక మోసం ఉండవచ్చునని, ఫేక్ స్క్రీన్ షాట్స్, నకిలీ యాప్స్‌తో మోసగిస్తారు. పెట్టుబడి అనే కీలకమైన నిర్ణయాన్ని అపరిచితుల సలహాలను నమ్మి తీసుకోవద్దని తెలియని గ్రూపుల లింకులు ఓపెన్ చేసి జాయిన్ అవ్వద్దని. అలా జాయిన్ అయినచో మీ ఫోన్ హ్యాక్ అయ్యి మీ బ్యాంకు ఎకౌంట్లో డబ్బు ఖాళీ అవుతుందని సిఐ రామారావు సూచించారు. మీకు తెలియకుండా మీ నెంబర్ తో మిగతా గ్రూపులకు మెసేజ్ లు మీరు పంపుతున్నట్లుగా వెళతాయని సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అనుమానంగా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని సిఐ రామారావు ప్రజలను కోరారు.



## గ్రామపంచాయతీలో గ్రామసభలు చేపట్టాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 20 నుంచి గ్రామ పంచాయతీల గ్రామసభలు తప్పనిసరిగా జరపాలని డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని తూమాడు గ్రామ సచివాలయం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన నుంచి 29వ తేదీ వరకు గ్రామ సభలో నిర్వహిస్తారని వివరించారు 20వ తేదీ తుమారు గ్రామం నుంచి ఈ గ్రామ సభలు ప్రారంభిస్తారని ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యము ఇంటి పనుల బకాయితో పాటు స్వామి మిత్ర సర్వేకు సంబంధించి వ్యక్త రే దేశం పూర్తిచేసుకుని గ్రామపంచాయతీ లో లబ్ధిదారులకు తెలియపరిచి ఆయా గ్రామపంచాయతీలో గ్రామసభలో తెలియపరచాలన్నారు అయితే ఈ స్వామి మిత్ర సర్వే వివరాలు ఆ గ్రామ ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ ను అడిగి తెలుసుకున్నారు ఈ గ్రామాల్లో స్వామి మిత్ర సర్వే ఎన్ని పూర్తి చేశారు. ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు ఈయన వెంట ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మౌనిక పాల్గొన్నారు.

## యర్రా కిరణ్ 48వ జయంతి



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు స్వర్గీయ ఎర్ర కిరణ్ 48వ జయంతి ఆ గ్రామ టిడిపి యూత్ దాసరి వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని సంఘంలో ఏర్పాటు చేశారు. తొలుత కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. యర్రా కిరణ్ పేదలకు అండగా ఉంటూ గ్రామం ప్రజలకు పార్టీ సేవలు ఎనలేని చేశారని దాసరి వినోద్ మరోసారి గుర్తు చేశారు. మనందరి మధ్య లేకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు చిమ్మిరి మాల్యాద్రి బ్రహ్మయ్య కృష్ణ తో పాటు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ హితం అకాక్షించండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ .. ఆంధ్రాశ్రమం లో ఆధ్యాత్మిక పరిమళాలు ఒంగోలు, 15/11/2025 నేను పుట్టిన సువి శాలమైన ఈ దేశం, ప్రపంచం బాగుండాలని ప్రతి పౌరుడు ఆకాక్షింస్తూ ఆ దేవ దేవుడు నీలకంఠె స్వరుని ప్రార్దించాలని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కారులు శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ సమాజానికి సూచిస్తూ భక్తులకు అనుగ్రహభాషణం చేసారు. కలియుగ కైలాసం వారణాసి క్షేత్రంలో భక్తులకు ఆవాసం ఇస్తున్న ఆంధ్రాశ్రమం లొ నీల కంఠెస్వరశతకం పై శ్రీ సామవేదం గారు భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా భక్తి మార్గం లొ అందరు పయనిస్తూ సమాజం పట్ల కూడా సామాజిక స్పృహ కలిగి ఉండాలని, అన్నారు. వారణాసి క్షేత్రంలోసాక్షాత్ నీలకంఠెస్వరు డు కొలువై ఉన్నారని, భక్తితో సేవిస్తే స్వామి అనుగ్రహం అందరికి లభిస్తుందని తెలిపారు. నిర్మలమైన మనస్సు తొ స్వామిని సేవిస్తూ అలాగే సమాజం పట్ల ఎంతో భాద్యత తొ మెలగాలని సూచించారు. నేడు ఉగ్ర మూకలు, దుష్ట శక్తులు సమాజం పై దాడులు కు పాల్పడుతూ,చెడు చేస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. దుష్ట శక్తులు రోజు రోజు కి కొత్త పుంతలు తొక్కుతూ సమాజానికి భయపెడుతూ, పౌరుల ప్రాణాలు హరిస్తున్న నేపథ్యం నేడు చూస్తున్నామని, ఈ దుష్ట శక్తుల భారీనుంచి కాపాడమని నీలకంఠె స్వరుని అందరు ప్రార్దించాలని కోరారు. సమాజం బాగుంటే మనం బాగుంటామని అందరు ఎరుకలో ఉంచుకోవాలని అనుగ్రహ భాషణం చేశారు. ఆంధ్రాశ్రమం లొ ఆధ్యాత్మిక పరిమళాలు భూకైలాస క్షేత్రం వారణాసి. అటువంటి క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ గంగా అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వనాధుని దర్శనంకు ప్రపంచ నలు మూలల నుంచి నిత్యం లక్ష లాది మంది భక్తులు వస్తుంటారు. కానీ ఈ క్షేత్రంలో వసతి సౌకర్యం కొంచెం కష్టం గా ఉంటుంది. పైగా భక్తులను బురిడీ కోటించే వాళ్ళు అనేకం. అలా చోటుచేసుకునే సంఘటనలు మనం సినీమాల్లో కూడా చూస్తుంటాం. అటువంటి ఈ కాశీ క్షేత్రంలో ముఖ్యంగా తెలుగు భక్తులకు శ్రీ రామ తారకా ఆంధ్రాశ్రమం రక్షణ తొ కూడిన వసతి ని దాదాపు ఆరు దశాబ్దాలుగా కల్పిస్తున్నది. నిత్యం వేలాది భక్తులు ఇక్కడ బస చేసుకోని, స్వామి వారిని దర్శించుకొని తిరిగి వెళ్ళుతుంటారు. కేవలం వసతి సౌకర్యం కాకుండ భక్తుల కు మంచి ఆధ్యాత్మిక సత్సంఘాలను ఆశ్రమ మేనే జింగ్ ట్రస్ట్ వేమూరి సుందరశాస్త్రి అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కంచి, కుర్తాళం, శృంగేరి పీఠాధి పతులను ఆహ్వానించి భక్తుల కు మంగళా శాసనాలు అందిస్తున్నారు. అలాగే హిందూ సమాజ అభ్యున్నతికి తోడ్ ప్పాటు అందించి, సమాజాన్ని జాగ్రతి చేసే ప్రముఖ ప్రవచన కారులు సామవేదం షణ్ముఖ శర్మ లాంటి పెద్దల చేత అధ్యాత్మిక ప్రసంగాలను భక్తులకు అందిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రాశ్రమం లొ ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి అని చెప్పవచ్చును. ఈ ఆశ్రమం లొ వసతి చేసిన భక్తులు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లొ ఆశ్రమం మేనేజింగ్ ట్రస్టి వేమూరి సుందర శాస్త్రి, ప్రముఖ వేద పండితులు మఠంపల్లి దక్షిణామూర్తి, ప్రముఖ గ్రంథ రచయిత సిబివి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## మూన్నాళ్ల ముచ్చటగా రూపాయి భోజనం




వేటపాలెం, మేజర్‌న్యూస్: పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో ప్రారంభించిన రూపాయి భోజ నాల అన్నసూక్తమ్ స్టాల్ ఇప్పుడు మూన్నాళ్ల ముచ్చటగా మారిపో యింది. ఘనంగా ప్రారంభించిన ఈ స్టాల్ కొద్ది రోజులు మాత్రమే పనిచేసి ఇప్పుడు ప్రజల నిరాశకు కారణమైంది. రోజూ రూపాయి చెల్లించి భోజనం పొందిన పేదలు సంతోషం వ్యక్తం చేసినా కొద్ది రోజులకు తర్వాత ఆ సేవలు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఆ ప్రదేశంలో భోజనం బదులు పళ్ల అమ్మకాలు మొదలైపో యాయి. యాజ మా న్యం మాత్రం కనీసం పట్టించు కోవడా నికే రాలే దు. "ప్రారంభ రోజుల్లో పెద్దగా ఫొటోలు తీయిం చుకు న్నారు, ప్రచారం చేశా రు. కానీ ఇప్పుడు ఏ పరిస్థితి ఉం దో చూడట్లేదు. మళ్లీ భోజనం మొ దలవుతుం దేమోనన్న ఆశ తో ప్రతీ రోజు వస్తున్నాం" అని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదల కోసం ఏర్పాటు చేసిన సేవ నిలిచిపోవడంపై అధికా రులు స్పందించి తిరిగి సేవలు అంది ంచేలా చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.



## పాడి రైతులకు దాణా పంపిణీ

తాళ్లూరు, కొర్రపాటివారిపాలెం , మేజరన్యూస్: కొత్తపాలెం 56 మంది పాడి రైతులకు రైతులకు 5 టన్నుల దానను జడ్పిటిసి సభ్యులు మారం వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది . సందర్భంగా జడ్పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై దాణా పంపిణీ చేయడం రైతులకు ఉపయోగమని ఆయన అన్నారు వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుకు అన్ని విధాల ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ %శీ% ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు డాక్టర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బస్తా ఖరీదు 1110 రూపాయలు 50% సబ్సిడీ కింద 550/- రైతులకు అందుబాటులో ఉంది. దీంతో అధిక పాల ఉత్పత్తి పెరుగుతుంది. అని ఆయన తెలిపారు కార్యక్రమంలో పాడి రైతులు పశువర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 'డాక్టర్ మద్దాళి'కి జీవిత సాఫల్య పురస్కారం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్ మరియు శ్రీ అభయ కలరాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు ను హైదరాబాద్ లో కళాకార్ తెలుగు టీవీ డాక్టర్ సిరాజ్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ నేషనల్ కళాసేవ పురస్కారం మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత సాఫల్య పురస్కారం, సేవా భూషణ్ మరియు కళా భూషణ్ బిరుదులతో ఘనంగా సన్మానించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలు 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కార వేడుకల్లో ఆయనకు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ కళా సేవ పురస్కారాన్ని డాక్టర్ మద్దాలి మాధవరావుకు అందజేశారు. కళా రంగంలో డాక్టర్ మద్దాళి మాధవరావు చేసినటువంటి సేవలకు గుర్తుగా ఆయనకు ఈ అరుదైన పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని హిందీ ప్రముఖ సినీనటి ట్రింకిల్ కపూర్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సయ్యద్ మీరా గారు కెమెరామెన్ అండ్ డైరెక్టర్, మెగాస్టార్ గణేష్ గారు సోషల్ ఆక్టివిటీస్ ప్రొడ్యూసర్ ఏపీ, కే వై గిరిరాజు గారు యాక్టర్ ప్రొడ్యూసర్ డైరెక్టర్, ఆర్ సి ఎం రాజుగారు డబ్బింగ్ ఆర్టిస్ట్, చెల్లి స్వప్న, యాక్ట్రెస్ పుష్ప, ఆర్టిస్ట్ నవ్య రావు, కిర్రాక్ సీత మూవీ యాక్టర్స్ బిగ్ బాస్ సేమ్,ఫిలిం నేషనల్ బ్యాట్మెంటన్ ప్లేయర్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఎస్ కే సిరాజ్ సీఈవో కళాకార్ తెలుగు టీవీ మాట్లాడుతూ సమాజ సేవ అనేది ఎంతో గొప్పదని కళా రంగానికి డాక్టర్ మద్దాలి మాధవరావు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. . దాదాపు 30 సంవత్సరాలు ఈ సంస్థను ఏర్పాటు చేసి అనేకమైన సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్నలను పొందుతూ చీమకుర్తి పట్టణానికి గర్వకారణంగా నిలిచారన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం ప్రక్కనే ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేయడం. ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారన్నారు.. కళాత్మకంగా ఇతరులకు సహాయం చేయడంలో ముందుండి ఎంతోమందికి సేవలందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవత్సవ, యాక్టర్ మెగాస్టార్ గణేష్, సోషల్ ఆక్టివిటీ రాజుగారు మూవీ డైరెక్టర్ మహేష్, చరిష్మా నాయుడు యాక్ట్రెస్ షాంపు మాస్టర్ కొరియోగ్రాఫర్, గణేష్ కొరియోగ్రాఫర్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు కు పలు స్వచ్ఛంద సంస్థలు కళా సంస్థలు సాహిత్య సంస్థలు అభినందనలు తెలియజేశారు.

# వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు



**కందులను గజమాలతో సత్కరించిన అనిల్**

**నాయకులు, అభిమానుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేసిన కందుల**

పొదిలి, మేజర్‌న్యూస్: టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కందులకు భారీగా భానా సంచ కాల్చి , పూల వర్షం కురిపించి వరికుంట్ల అనిల్ ఘన స్వాగతం పలికారు. అలాగే శాలువా కప్పి , బొకే అందించి గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది,నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, ఐ కాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి, ముల్లా ఖయ్యూం, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహరున్నీసా బేగం, ఏఎంసీ డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ షహనాద్ బేగం, వీరిశెట్టి సురేష్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేశా, మహమ్మద్, గాలి ముట్టి నరసింహారావు, టెంట్ హౌస్ రాము, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరగలదిన్నే బీసీ కాలనీవాసులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మల్లెబోయిన బాల బ్రహ్మయ్య**

పామూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిరగలదిన్నే గ్రామంలోని బీసీ కాలనీ పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ అన్నారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా బ్రహ్మయ్య తాహసిల్దార్ ఆర్. వాసుదేవరావుకు వినతిపత్రం అందజేశారు. తిరగలదిన్నే బీసీ కాలనీలో జీవనోపాధి కోసం అలమటిస్తున్న పేదలకు ఇళ్లస్థలాలు వెంటనే కేటాయించాలని కోరారు.తిరగలదిన్నే గ్రామంలో సర్వే నెంబర్ 119/2లో ఉన్న 26.10 సెంట్ల ప్రభుత్వ భూమి పూర్వంలో లేఅవుట్‌గా మార్చి పట్టాలు మంజూరు చేసినా ఇప్పుడు ఆ భూమిలో అక్రమాలు పెరిగిపోయాయి అన్నారు. సర్వే నిర్వహించి నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.తిరగలదిన్నే బీసీ కాలనీ వాసులు ఎన్నేళ్లుగా ఎదురు చూస్తున్నారని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ తాసిల్దార్‌ను కోరారు. భూసర్వే నిర్వహించి ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించే చర్యలు తీసుకుంటాం అని తాహసిల్దార్ ఆర్.వాసుదేవరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం,బూత్ ఇంచార్జీ ఆవుల రమణమ్మ,బ్రహ్మయ్య,బొట్ల కోటయ్య,బొట్ల చిన్నబ్బయ తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**-జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మూర్ఛ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి వారిలో అవగాహన నింపి చైతన్యం పెంచాల్సిన బాధ్యత వైద్య రంగంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని జిజిహెచ్ సూపరిండెంట్ డా. ఎస్ మాణిక్య రావు పిలుపునిచ్చారు. ప్రపంచ మూర్ఛ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూర్ఛవ్యాధి గురైన వారి పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వారి చేతుల్లో తాళాలు పెట్టడం పరిపాటి అయిపోయింది అని అల కాకుండా వారి నాలుకపై ఒత్తిడి పడకుండా పల్లకు మధ్యలో ఎదైన్ గట్టి వస్తువు వుంచల్నారు. జిజిహెచ్ న్యూరిలాజి విభాగం ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. నురలజి విభాగం వైద్యులు డా నటరాజ్, డా. ఎస్. హరి ప్రజల అందేహల్ని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సూపరిండెంట్ డా ఏడుకొండల రావు, డా ప్రభాకర్, సిఎస్ఆర్ఎంవో డా. మాధవి లత, న్యూరాలజి విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన సోపానాలు లాంటివని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు సిహెచ్ కోటేశ్వరరావు అన్నారు. సోమవారం శాఖా గ్రంథాలయం కొత్తపట్నం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయం మీద ఒక కవితను వివరించారు. గ్రంథాలయల ఉపయోగాలు గురించి విద్యార్థులకు చెప్పారు. సెల్ ఫోన్ వద్దు పుస్తకం ముద్దు అని సెల్ ఫోన్ వల్ల ఉపయోగాలు నష్టాలు పుస్తకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ప్రతిరోజు పుస్తక పఠనం అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులచే పద్యాలు కవితలు చెప్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సి.హెచ్. అజయ్ బాబు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు, ఉపాద్యాయులు పి.శ్రీను, విద్యార్థులు, పాల్గొన్నారు.





## ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై కళాజాత, వీధి నాటిక ప్రదర్శనలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలు పై నాబార్డ్ సౌజన్యంతో ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా కళాజాత, వీధినాటిక కార్యక్రమాలు, వి.సత్యకృష్ణ కళాజాత, తాడేపల్లిగూడెం బృందం వారిచే బ్యాంక్ నగదు రహిత లావాదేవీల పై, అనగా వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, గృహ రుణాలు, వ్యాపార రుణాలు, డ్వాక్రా రుణాలు, సహకార సమైక్య, లాకర్ సదుపాయం, ఫిక్స్డ్ డిపాజిట్స్, ధనవృద్ధి డిపాజిట్ స్కీమ్, మనందరి కావాలి సహకార బ్యాంక్, అకౌంట్స్, సైబర్ క్రైమ్, బీమా పథకాలు మరియు బ్యాంకు అందించే అన్ని విషయాలపై రైతులకు, మహిళలకు, ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీధినాటికా కళాజాత ప్రదర్శించారు.

## పి. నాయుడుపాలెంలో సీజన్ హాస్టల్‌లో చేరటానికి దరఖాస్తులు ఆహ్వానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : చీమకుర్తి మండలంలోని వలసదారుల పిల్లల విద్యార్థుల కొరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, 2025-26 విద్యా సంవత్సరంకు సంబంధించి పడమటి నాయుడుపాలెం గ్రామము, చీమకుర్తి మండలంలో డిసెంబర్ 1వ తేదీ, 2025 నుండి సీజనల్ హాస్టల్ ( 44 మంది విద్యార్థుల కొరకు) ప్రారంభించుటకు అనుమతించడం అయినది. పడమటి నాయుడుపాలెం గ్రామము, చీమకుర్తి మండలము నందు సీజనల్ హాస్టల్ ప్రారంభించుటకు స్వచ్ఛంద సంస్థలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వారి నుండి దరఖాస్తులు తేదీ: 15-11- 2025 నుండి 22-11- 2025 వరకు అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సమగ్ర శిక్ష ఒంగోలు కార్యాలయం నందు స్వీకరించబడును. ఏమైనా వివరములకొరకు ఆల్టర్నేటివ్‌స్కూల్స్ కోఆర్డినేటర్, సమగ్రశిక్ష ఒంగోలు, ఫోన్ నెంబర్: 9505032613 నకు సంప్రదించవచ్చునని చీమకుర్తి మండల విద్యాశాఖ అధికారులు శివాజీ, నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి: ఎస్పీ

**- జిల్లా పోలీసు మీకోసం 130 ఫిర్యాదులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి ఫిర్యాదును సమర్థవంతంగా పరిశీలించాలంటూ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 130 ఫిర్యాదులు అందాయి.జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, పొదిలి సీఐ యం.రాజేష్ కుమార్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పామూరు సీఐ యం.శ్రీనివాసరావు సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ ప్రాముఖ్యతపై అవగాహన



ఉలవపాడు మేజర్ న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. మానసిక ఆనందం కోసం వివిధ పోటీలు నిర్వహించి, స్నాక్స్ అందజేశారు.